RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 4 -7 - 2024 పేజీలు : 6

Digital Edition

## ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం



మన సాక్షి గొంతుక డెస్క్:

ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ కీలక నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పార్టీని మరింతబలోపేతం

చేసేందుకుచేపట్టాల్సిన భవిష్యత్కార్యాచరణ, తదితర రాజకీయ అంశాలపై జరిగిన చర్చ లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ సమావేశంలో నల్లగొండ తదితర జిల్లాల మాజీ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు , ఎంఎల్సీ లు పాల్గొన్నారు.. వారిలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎంఎల్సీ లు మధుసూదనాచారి, కోటిరెడ్డి, డా.గాదరి కిశోర్ కుమార్, పల్లా రాజేశ్వర్ రెడ్డి కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద బిక్షమయ్య గౌడ్, కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో

### మరో కీలక పరిణామం



మన సాక్షి గొంతుకఢిల్లీ:

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం

చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎంపీ, సీనియర్ నేత కేశవరావు కాంగ్రెస్లో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, దీపాదాస్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీలో అత్యంత కీలక నేతగా, కేసీఆర్కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న కే కేశవరావు ఆ పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా గుర్తింపు పొందిన కేశవరావు గతంలో అనేక పదవులు కూడా పొందారు. అయితే మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ పార్టీకి రాజీనామా చేసి.. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) లోకి చేరారు. కేసీఆర్తో కలిసి పని చేసిన ఆయనకు రెండుసార్లు ఎంపీగా(రాజ్యసభ) అవకాశం దక్కింది.

## బ్లాక్ కమాండోస్

## మహిళా సైన్యం రక్షణ



మన సాక్షి గొంతుక డెస్క్:

ఉత్తరప్రదేశ్ హత్రాస్ తొక్కిసలాటలో 121 మంది మరణానికి కారణమైన భోలే బాబా గురించి పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.తనని తాను స్వయంగా దేవుడిగా ప్రకటించుకున్న భోలే బాబాకు విపరీతమైన ఫాలోయింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. యూపీలోని మెయిన్పురిలో భారీ మొత్తంలో పొందిన విరాళాలతో నిర్మించిన విశాలమైన ఆశ్రమం ఆయన భక్తులలో ఆయనకున్న పట్టు, ఆదరణకు నిలువెత్తు సాక్ష్యాలుగానిలుస్తున్నాయి.వివాదాలు ఆయన్ని వెంటాతుండడంతో తన ప్రాణాలు ముప్పు వాటిల్లుతుందనే అనుమానం ఎక్కువగా ఉండేదని పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్లోని ఎటా జిల్లాలోని బహదూర్ నగరి గ్రామంలోని తన ఇంటికి దాదాపు ఎనిమిదేళ్లుగా భోలే బాబా వెళ్లలేదు. అతని చుట్టూ బ్లాక్ కమాండో తరహాలో మహిళలు 24 గంటలు కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నట్లు తేలింది.

ఆశ్రమంలో భోలే బాబాకు ఓ గది ఉంది. అందులో భోలే బాబా ఎంపిక చేసిన ఏడుగురు వ్యక్తులకు మాత్రమే అందులోకి అనుమతించే వారు. ఏడుగురిలోమహిళలు,సేవకులున్నారు.సెక్యూరిటీ ప్రోటోకాలు అనుగుణంగా రాత్రి 8 గంటల తర్వాత ఎవరినీ కలవడని పలు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి.

## రాజధాని బ్రాండ్ ఇమేజ్ ను సర్వనాశనం చేసిన జగన్ ప్రభుత్వం




### ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు

మన సాక్షి గొంతుక డెస్క్:

అమరావతిపై కక్షతో విధ్వంసానికి పాల్పడిన జగన్ ప్రభుత్వం.. రాజధాని బ్రాండ్ ఇమేజ్ను సర్వనాశనం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. విభజన జరిగి పదేళ్లయినా రాజధాని నగరం లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ లాంటి మతిలేనివారు తప్ప రాజధానిని మారుస్తానని ఎవరూ అనరని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం బూడిదగా మార్చిన ప్రాంతం నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతామని, అమరావతి బ్రాండ్ ఇమేజ్ను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. ప్రజలు, పెట్టుబడిదారుల్లో అమరావతిపై మళ్లీ నమ్మకం కలిగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రాజధానిలో చేసిన విధ్వంసం, భవిష్యత్ కార్యాచరణపై ఆయన బుధవారం సచివాలయంలో శ్వేతపత్రం విడుదల చేసి, పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

## బి ఆర్ఎస్ ఎమ్మెల్యే పై కేసునమోదు

మన సాక్షి గొంతుక డెస్క్:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిర్రెడ్డిపై.. కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 221, 126(2) కింద కరీంనగర్ ఒకటో ఠాణాలో కేసు నమోదైంది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిర్రెడ్డిపై.. కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 221, 126(2) కింద కరీంనగర్ ఒకటో ఠాణాలో కేసు నమోదైంది.



మంగళవారం కరీంనగర్ జడ్పీ సమావేశంలో తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదంటూ భారాస ఎమ్మెల్యే కౌశిర్రెడ్డి పోడియం వద్ద కూర్చొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. అక్కడి నుంచి కలెక్టర్ పమేలా సత్పతి వెళ్లే క్రమంలో ఆమెను అడ్డగించారు. దీంతో సమావేశానికి ఆటంకం కలిగించడంతోపాటు, కలెక్టర్ వెళ్లకుండా అడ్డుకున్నారంటూ జడ్పీ కార్యాలయ పర్యవేక్షణ అధికారి ఎం. శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ 221, 126(2) కింద ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ ఒకటో ఠాణా సీఐ సరిలాల్ పేర్కొన్నారు.

## కవితకు జ్యుడీషియల్ కస్టడీ మళ్లీ పొడిగింపు..

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. కవిత జ్యుడీషియల్ కస్టడీని జులై 25 వరకు కోర్టు పొడిగించింది. నేటితో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియగా.. జైలు అధికారులు కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు. తదుపరి విచారణను రౌజ్ అవెన్యూ కోర్టు జూలై 25కి వాయిదా వేసింది. 24 రోజుల తరువాత కవితను అధికారులు మళ్లీ కోర్టుకు ముందుకు హాజరు పరచనున్నారు. అయితే ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాదనలు విన్న కోర్టు కవితకు జూలై 25వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది.

## ప్రధానితో సీఎం చంద్రబాబు భేటీ



మన సాక్షి గొంతుక డెస్క్:

సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు బయల్దేరారు. ఉదయం 10.15 గంటలకు ప్రధాని మోదీతో సీఎం భేటీ అవ్వనున్నారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం, ఇతర అంశాలను ప్రధానికి వివరించనున్నారు. ప్రధానితో భేటీ అనంతరం హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్లతో వేర్వేరుగా చంద్రబాబు సమావేశం కానున్నారు. పోలవరం, అమరావతి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆర్థిక మంత్రికి నివేదిక ఇవ్వనున్నారు

## 6 వేల పెన్షన్ పెంపు పై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేత.



### రంగారెడ్డి జిల్లా ఎన్పి ఆర్డి కమిటీ సభ్యులు



మన సాక్షి గొంతుక / షాద్ నగర్ ప్రతి నిధి:-

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల  జాతీయ వేదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ శశాంక్ కు వినతి పత్రం అందజేశారు.

వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలు...కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ 300 రూపాయల నుండి 3000లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ 6000 లకు పెంచాలని  విజ్ఞప్తి చేస్తుంది. 2011నుండి కేంద్ర ప్రభుత్వం వాటా పెన్షన్లలో కేవలం 300 రూపాయలు మాత్రమే ఉంది. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలి. ధరల పెరుగుదల సూచి ఇండెక్స్ కు పెన్షన్స్ ను అనుసంధానం చేయాలి. ప్రస్తుతం కేంద్రం ఇస్తున్న పెన్షన్ వాటాను 3000 లకు పెంచాలని ఎన్పి ఆర్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలన్నారు. 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 7నెలలు గడుస్తుంది. పెన్షన్స్ పెంపు కోసం 44,49,767 మంది లబ్దిదారులు ఎదురు చూస్తున్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికి పెన్షన్ మంజూరు కాలేదు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17ను విడుదల చేసింది. దీన్ని వెంటనే రద్దు చేయాలి. 2015 కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారి ఆన్లైన్లో ప్రింట్ తీసుకునే అవకాశం లేదు. 2015 కంటే ముందు ఇచ్చిన సదరం సర్టిఫికెట్స్ లను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలి.ప్రభుత్వం శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.ప్రతి నెల 5వ తేదీలోపు పెన్షన్స్ పంపిణి చేసే విదంగా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు 5 శాతం కేటాయించే విదంగా చర్యలు తీసుకోవాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావేన్స్ కోసం లబ్దిదారుల గుర్తింపు పక్రియను వెంటనే పూర్తి చేయాలని పలు అంశాలను మెమోరండం లిఖితపూర్వకంగా అందజేశారు. త్వరితగతిన పెన్షన్ పెంపు పై నిర్ణయం తీసుకుని  అమలయ్యేలా చూడాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు , జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్, షాద్నగర్ డివిజన్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



4 జులై మన సాక్షి గొంతుక

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో జే ఏ ఎస్ గార్డెన్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలును వీడ్కోలు తెలుపుతూ,వారిని ఉద్దేశించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ఆత్మకూరు మండలాన్ని అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ముందు ఉంచుతానని,మీ అందరికీ మరొక్కసారి హామీ ఇస్తున్నాను, అదేవిధంగా ఐదు సంవత్సరాలు పదవి పూర్తి చేసుకున్న జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ, పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవయే శాశ్వతం అని అన్నారు, పదవి ఉన్న లేకున్నా వెనుకడుగు వేయకుండా అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి ప్రజల్లో మమేకమై అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు,ప్రజా పాలన ప్రభుత్వంలో మీ అందరి సహకారంతో మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని,ఎలక్షన్లో భాగంగా మీకు ఇచ్చిన హామీని నెరవేరుస్తానని పునాది గాని కాలువ పనులను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తానని,మరొక్కసారి మీ అందరికీ హామీ ఇస్తున్నాను,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులకు ఎవరికి అవకాశం వచ్చినా పార్టీ శ్రేయస్సు కొరకు తమ వంతు సహకారంగా ప్రతి ఒక్క నాయకుడు ముందుండి,భారీ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మన అందరి మీద ఉంది,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, జడ్పిటిసి,ఎంపీపీ,ఎంపీటీసీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మండల అధ్యక్షుడు గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పదవి విరమణ పొందిన ప్రజా ప్రతినిధులకు వీడ్కోలు తెలిపిన దయ్యాల రాజు



4 జులై మన సాక్షి గొంతుక

ఆత్మకూర్ మండల కేంద్రంలో జే ఏ ఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధుల పదవీ వీడ్కోలు సమావేశంలో తుక్కాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు పాల్గొని,పదవి విరమణ పూర్తి చేసుకున్న ఎంపీపీ జడ్పిటిసి వివిధ గ్రామాల ఎంపీటీసీలకు వీడ్కోలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక బిక్షం,సారయ్య,నరసయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు,

## ఇండ్ల పట్టాలు వచ్చేవరకు భూపోరాటం కొనసాగిస్తాం.





### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులో గల 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులు అందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేవరకు భూ పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ అన్నారు. బుధవారం రోజున గుడిసే వాసుల జనరల్ బాడీ సమావేశం భూ పోరాట కన్వీనర్ పర్వతం నరసింహులు అధ్యక్షతన ఈ కార్యక్రమానికి,ముఖ్యఅతిథిగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో ఇళ్ల స్థలాల పంపిణీ వాగ్దానం ముఖ్యమైందని ప్రజలు ఇళ్ల స్థలాలు లేక ఇంటిఅద్దెలు కట్టలేక అనేక అవస్థలు పడుతున్నారని ప్రజల కనీస అవసరాలైన కూడు గూడు నీడ వంటి సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. 174 నెంబర్ లో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని అలాగే గుడిసెలు వేసుకున్న గుడిసె వాసుల కు మౌలిక వసతులైన కరెంటు మంచినీరు సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకున్న పేదలపై రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు గుడిసెలు కాలి చేయాలని ఒత్తిడి పెంచుతున్నారని ఒత్తిడి పెంచడం కాదు, ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు హితవుపలికారు. ఏది ఏమైనా గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలు వచ్చేవరకు సిపిఎం వారికి అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ,మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగళ్ళ అశోక్ ,బండ కింది బాల నారాయణ, వెంకటవ్వ, బాల్ రాజు, కరుణాకర్ ,రాములు, మధు ప్రసాద్ ,శోభ బుచ్చమ్మ, హరి, స్వర్ణ ,మమత ,నిర్మల, ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ.

### సామాజిక వేత్త అమురి వేణు.



మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో తను చదివిన పాఠశాలకు పుట్టిన ఊరికి ఏదోఒక విధంగా సహాయపడాలని సామాజిక వేత్త అమురి వేణు, బుధవారం  తమ్మడపల్లి గ్రామంలోని తను చదివిన  ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మున్ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు  మరెన్నో చేసి తనవంతు సహకారం గ్రామానికి గాని విద్యార్థులకు గానిఅందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోనూనెముంతలనిఖిత,సానిక రాజు,పయ్యావులరాజు ,కడప రాజు,మేకల మహేష్ ,ముక్క అరవింద్ మట్టి అశోక్,  పద్మ అజయ్ కుమార్ ,కొమ్ము శ్రీకాంత్, అఖిల్ అభి మోత్కూరి మహేష్,  తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ వీడ్కోలు శుభాకాంక్షలు.

సద్దాం హుస్సేన్ ఎం ఏ బి ఈ డి



మనస్సాక్షి గొంతుక/ న్యూస్ పాపన్నపేట

శ్రీమతి శ్రీ పుల్లన్న గారి చందనా ప్రశాంత్ రెడ్డి
మండల పరిషత్ అధ్యక్షులు
పాపన్నపేట.
అతి చిన్న వయసులో మండల పరిషత్ అధ్యక్షులుగా
ఎన్నికై...
2019 నుండి 2024 వరకు
మండల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడి...
అచిరకాలంలోనేఅంతులేని
కీర్తిని సంపాదించి...
మండల ప్రజల హృదయాలలో నిలిచిన ఆదర్శ నాయకులు
శ్రీమతి శ్రీ చందనా ప్రశాంత్ రెడ్డి గారికి ఐదేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగాశుభాకాంక్షలు తెలుపుతూ...
రాబోయో రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరుకుంటూ...
వనదుర్గా మాత ఆశీస్సులు ఎల్లవేళలా
మీపై ఉండాలని వేడుకుంటూ...
హృదయ పూర్వక శుభాభినందనలు...శుభాకాంక్షలతో.....
మీ అభిమాన శ్రేయోభిలాషి సద్దాం హుస్సేన్

# రేకుర్తి కంటి ఆసుపత్రి కి మూడవ బ్యాచ్ లో 41 మంది తరలింపు



మన సాక్షి గొంతుక, జూలై 03. (చెన్నూర్)



చెన్నూరులోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మదేకర్ ఉదార కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో మరియు గర్మిల్ల లయన్స్ క్లబ్ మంచిర్యాల వారు సంయుక్తముగా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన విషయం తెలిసిందే. 200 లకు పైగా మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించగా మొదటి బ్యాచ్ లో లో 33 మంది,రెండవ బ్యాచ్ లో 36 మందికి కంటి ఆపరేషన్ విజయవంతం అయ్యాయని, నేడు (03.07.2024) మూడవ బ్యాచ్ 41 మందిని రేకుర్తి ఆసుపత్రికి, రేకుర్తి బస్సు ద్వారా పంపినట్లు గర్మిల్ల లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ మ్ జే ఎఫ్ తెలిపారు. కంటి పేషెంట్స్ , వాలెంటీర్స్ లను ఉద్దేశించి మాట్లాడుతూ రేకుర్తి ఆసుపత్రి ని,పరిసరాలను శుభ్రంగా ఉంచడం,డాక్టర్స్,సిబ్బంది పట్ల గౌరవాన్ని కలిగి ఉండడం, క్రమశిక్షణను పాటించడం వంటి అనేక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ జాడి తిరుపతి, శ్రీ నిమ్మల సాగర్ సాయిరాం ఫంక్షన్ హాల్ యజమాని శ్రీ ఐత మాదాసు కిష్టయ్య జగదీశ్,మంచాల రాజబాబు, మంచాల వెంకన్న ,లక్ష్మణ్ రావు, గర్మిల్ల లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ వేముల ప్రవీణ్, తుమ్మ శ్రీపాల్, చింతల సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఏడుపాయల దుర్గ భవాని దేవస్థానం ఈవో ఇంచార్జ్ డి కృష్ణ ప్రసాద్




మన సాక్షి గొంతుక /న్యూస్ పాపన్నపేట

ఈరోజు శ్రీ ఏడుపాయల దేవస్థానం ఈవోగా ఇచార్జ్ తీసుకున్న డి. కృష్ణ ప్రసాద్ గారు వారికి ఆలయ చైర్మన్ సాతెల్లి బాలా గౌడ్ గారు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మెదక్ గౌరవ కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# ఘనంగా వీడ్కోలు సమావేశం

మన సాక్షి గొంతుక /న్యూస్ పాపన్నపేట

మండల పరిషత్ కార్యాలయ మొదటి అంతస్థు ప్రారంభోత్సవం,ఎంపీటీసీ ల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు సేవచేయడానికి పదవిలో బాధ్యతగా తమ వంతు న్యాయం చేశామని,ప్రజలకు అందుబాటులో ఉన్నామని అన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు ముందుకు వెళ్లామని గుర్తుచేశారు.వందకు 70 శాతం తమ వంతు న్యాయం చేశామన్నారు.సహకరించిన అధికారులకు,మండల నాయకులకు,ప్రజలకు ధన్యవాదలు తెలిపారు.ఎంపీటీసీ లకు అధికారులు,నాయకులు ఘనంగా సన్మానించారు.వారి సేవలను కొనియాడారు.ఇందులో భాగంగా తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంపీవో లక్ష్మీకాంత్ రెడ్డి,వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షుడు వడ్ల కుబేరుడు,కోఆప్షన్ గౌస్, ఎంపీటీసీ లు అకుల శ్రీనివాస్,రమేష్ గౌడ్,వసంత శ్రీనివాస్ రెడ్డి,మౌనిక రాజు,నీరుడి జ్యోతి సాయిలు,నాగమణి,ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ చైర్మన్ బాలాగౌడ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,నాయకులు డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముశెట్టి కిష్టయ్య,
లింగంపేట నరేందర్ గౌడ్, క్యాస గాళ్ల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు









# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక /జులై 03/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట మండల పరిధిలోగల లింగంధన గ్రామంలో, కీర్తిశేషులు నాగిళ్ల దేవకమ్మ అకాల మరణం చెందారు. వారి మరణ వార్త విన్న షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, 5000 రూపాయలు, టిఆర్ఎస్ పార్టీ కేశంపేట మండల్ కోశాధికారి గుబ్బ సుదర్శన్ గుప్తా 2000 రూపాయలు, సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ 2000 రూపాయలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండేల తిరుపతి రెడ్డి2000 రూపాయలు,మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగిళ్ళ చిన్న రామస్వామి. నాగిళ్ల పెద్దకృష్ణయ్య, నాగిల్ల జంగయ్య, కానుగుల భాస్కర్, నాగిళ్ల బాలస్వామి, నాగిళ్ల చిన్న బాలయ్య, కానుగుల శ్రీనివాస్, నాగిళ్ల నరసింహ, కొమీరే లక్ష్మయ్య, నాగిళ్ల లింగం, నాగిళ్ల భాస్కర్, కనుగుల బాలకిష్ణయ్య, పిట్టల నాగులు, నెల్లికంటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్



మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

) మండల పరిధిలోగల లింగంధన గ్రామంలో, కీర్తిశేషులు నాగిళ్ల దేవకమ్మ మంగళవారం రోజున అకాల మరణం చెందారు. వారి మరణ వార్త తెలుసుకున్న కేశంపేట జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి,5000 రూపాయలు షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, 5000 రూపాయలు, కేశంపేట మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బండిల రాజేందర్ రెడ్డి గారు 5000 రూపాయలు, మాజీ సర్పంచ్ నాగిళ్ల ప్రతాప్ 2000 రూపాయలు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ 2000 రూపాయలు టిఆర్ఎస్ పార్టీ కేశంపేట మండల కోశాధికారి గుబ్బ సుదర్శన్ గుప్తా 2000 రూపాయలు, , టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండేల తిరుపతి రెడ్డి గారు 2000 రూపాయలు,

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగిళ్ళ చిన్న రామస్వామి. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెల్లికంటి బాలయ్య , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్ నాగిళ్ల పెద్దకృష్ణయ్య, నాగిల్ల జంగయ్య, కానుగుల భాస్కర్, నాగిళ్ల బాలస్వామి, నాగిళ్ల పురుషోత్తం , నాగిల్ల వినయ్ శ్రీశైలం, ఎల్లయ్య నాగిళ్ల చిన్న బాలయ్య, కానుగుల శ్రీనివాస్, నాగిళ్ల నరసింహ, కొమీరే లక్ష్మయ్య, నాగిళ్ల లింగం, నాగిళ్ల భాస్కర్, కనుగుల బాలకిష్ణయ్య, పిట్టల నాగులు, నెల్లికంటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## పాపన్నపేట స్కూల్ నుండి ఇద్దరికీ త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించడం జరిగింది



మన సాక్షి గొంతుక /న్యూస్ పాపన్నపేట

ఈరోజు ప్రకటించిన బాసర సీట్లలో పాపన్నపేట జడ్.పి.హెచ్ ఏస్ స్కూల్ నుండి

షాహేద్ అఫ్రీదరియు కే. అక్షయ ఇద్దరు కూడా సీట్లు సాధించడం జరిగింది... ఇద్దరినీ పాఠశాల తరఫున ఉపాధ్యాయులు మరియు పాపన్నపేట గ్రామ ప్రజలు అభినందించారు

# కరెంటు బిల్లులతో కన్నీరు పెట్టిస్తున్నరు



మన సాక్షి గొంతుక, జులై 03. (చెన్నూర్)

చెన్నూరు పట్టణ పరిధిలో విద్యుత్తు సిబ్బంది కరెంటు బిల్లులు నమోదు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తూ, పట్టణ వాసులపై పెనుభారం మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు. కరెంటు బిల్లు 30 రోజులకు మతమే ఇవ్వాల్సి ఉండగా విద్యుత్తు సిబ్బంది అదనపు రోజులు నమోదు చేస్తుండగా గృహజ్యోతి పథకం తమకు వర్తించకపోగా తమపై అదనపు భారం పడుతుందని పట్టణానికి చెందిన సోదరి ఆనంద్ అనే యువకుడు సమాజిక మధ్యమాల్లో తన ఆవేదనను వ్యక్తం చేయగా, విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని ఆదర్శ్ నగరులోని తమ ఇంటి కరెంటు బిల్లు విద్యుత్తు సిబ్బంది 43 రోజులకు ఇవ్వగా అదనంగా 937రూపాయలు వచ్చిందని, ఇదేంటని ప్రశ్నించగా వారు స్పందించకపోవడంతో చెన్నూరు విద్యుత్తు కార్యాలయాన్ని సందర్శించగా అధికారులు సైతం బిల్లులు ఇవ్వడంలో ఆసల్యం అయితే బిల్లులు అలాగే ఇవ్వడం జరుగుతుందని తనపట్ల దురుసుగా ప్రవర్తించినట్లు ఆనంద్ ఆరోపించారు. తనలాగే పట్టణంలో ఎందరినో విద్యుత్తు సిబ్బంది వారి అలసత్వం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విధుల్లో నిర్లక్ష్యం వహించి, ప్రజలకు కరెంటు బిల్లులతో కన్నీరు పెట్టిస్తున్న వారిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని, మరోమారు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ఆనంద్ కోరారు.

# ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మానం

## పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

ఎంపీటీసీల ఆత్మీయ సన్మాన సభ ను బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో బుధవారం రోజున నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ ఐదు ఏళ్లలో చేసిన అభివృద్ధి గురించి క్లుప్తంగా వివరించారు. పదవీ విరమణ తీసుకుంటున్నందుకు బాధగా ఉన్నా ఎల్లవేళలా ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపి భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నికైన ఎంపీటీసీలను, జడ్పీటీసీలను, ఎంపీపీ లకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నికై కార్యక్రమాలు చేపట్టి మండలాన్ని అభివృద్ధి బాటలో ఉంచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా తన సొంత ఆస్పత్రిలో ప్రజాసేవ చేస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడూ ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా, జడ్పీ చైర్మన్ భాగ్యలక్ష్మి, తాసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, పలువురు ఎంపీటీసీలు, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు బో డిగం చంద్రారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి ,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

